# ఒలింపిక్ క్రీడా సమాచారం

www.ivinginfo4u.com

## ప్రాచీన ఒలింపిక్ క్రీడలు

## క్రీపూ 776లో గ్రీస్ లో ప్రారంభమయ్యాయి

1896 గ్రీస్ రాజధాని ఏథెన్స్ లో ఫ్రాన్స్ కు చెందిన పీయూరి డి . కౌబర్టీన్ కృషి ఫలితంగా ఆవిర్భావించాయి ఈయనను ఆధునిక ఒలింపిక్ క్రీడల పితామహుడు అంటారు . 1896 ఏథెన్స్ ఒలింపిక్స్ లో కేవలం 14 దేశాలు మాత్రమే పాల్గొన్నాయి

వీటిని నాలుగేళ్ళకోకసారి  నిర్వహిస్తారు వీటినే వేసవి ఒలింపిక్స్  అని కూడా అంటారు

(శీతకాల ఒలింపిక్ క్రీడలు 1924 లో ప్రారంభమయ్యాయి .)

ఒలింపిక్ క్రీడల్లో  మహిళలు పాల్గొన్నే అవకాశం 1900 సంవత్సరం లో క్రీడల నుండి ప్రారంభమైంది .

givinginfo4u
givinginfo4u@gmail.com

దక్షిణార్ధ గోళంలో తొలిసారిగా ఒలింపిక్స్ 1956లో (ఆస్ట్రేలియాలో ని మెల్బోర్న్ లో జరిగాయి .

ఒలింపిక్స్ క్రీడల మస్కట్ ను 1972 లో మ్యూనిచ్ లో జరిగిన క్రీడల్లో తొలిసారి ప్రవేశ పెట్టారు .

# ఒలింపిక్స్ కి అసలు ఆతిధ్యమివ్వని  ఖండం – ఆఫ్రికా

మొదటి ప్రపంచ యుద్ధం వలన 1916 లోను , రెండవ ప్రపంచ యుద్ధం

1940,1944 సంవత్సరాలలోనూ ఈ క్రీడలు నిర్వహించలేదు

పీయూరి డి . కౌబర్టీన్ సలహామేరకు 1913
లో ఒలింపిక్స్ పతాకం ను తయారు
చేయబడింది .

ఒలింపిక్స్ పతాకమును 1920లో
బెల్జియంలో ఆంట్వెర్ప్ స్టేడియం లో
మొదటిసారిగా ఎగుర వేశారు .

ఈ పతాకం పొడవు వెడల్పు నిష్పత్తి 3:2

givinginfo4u



www.givinginfo4u.com

ఒలింపిక్స్ పతాకంలో ఉండే 5 రింగులు , 5 ఖండాలను సూచిస్తాయి .

పై వరుసలో 3 రింగులు , క్రింది వరుసలో 2 రింగులు ఉంటాయి

5 రింగుల్లో
నీలం రింగు – ఐరోపా ఖండాన్ని
నలుపు రింగు - ఆఫ్రికా ఖండాన్ని
ఎరుపు రింగు - అమెరికా ఖండాన్ని
ఆకుపచ్చ రింగు - ఆస్ట్రేలియా ఖండాన్ని
పసుపురింగు – ఆసియా ఖండాన్ని
సూచిస్తాయి

givinginfo4u
givinginfo4u@gmail.com

ఒలింపిక్స్ జ్యోతి మొదట 1928 ఆమ్ స్టర్ డాం క్రీడల్లో వెలిగించారు .

ఆధునిక ఒలింపిక్స్ జ్యోతి 1936 బెర్లిన్ క్రీడల్లో ప్రారంభించారు .

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ ( ఐఓసి ) పీయూరి డి . కౌబర్టీన్ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీని 1894 జూన్ 23న స్థాపించి ఒలింపిక్ క్రీడల పునరుద్ధరణకు కృషి చేశాడు .

ఐఓసి ప్రధాన కార్యలయం (స్విట్జర్ లాండ్ )

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

# అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ( ఐఓసి) అధ్యక్షులు

మొదటి అధ్యక్షుడు : డే మిత్రియాస్ వికెలాస్ (గ్రీస్ ) (1894 – 1896)

2వ అధ్యక్షుడు : పీయూరి డి కౌ బర్టీన్ (ఫ్రాన్స్ )

8వ అధ్యక్షుడు : జాక్వెస్ రోగే (బెల్జియం )

9వ అధ్యక్షుడు : థామస్ బాచ్ (జర్మనీ 2103నుండి

# ఒలింపిక్స్ ఆతిథ్య నగరాలు

1896 -------- ఏథెన్స్ ( గ్రీస్ )

1900 --- పారిస్ ( ఫ్రాన్స్ ) ,1924

2012---లండన్ ,

2016 -------రియోడిజనేరో (బ్రెజిల్)

2020 --టోక్యో 1964లో కూడా ఒలింపిక్స్ నిర్వహించింది

2వ సారి నిర్వహించిన తొలి ఆసియా నగరం

givinginfo4u
givinginfo4u@gmail.com

కోవిడ్ -19 మహమ్మారి కారణంగా 2020 క్రీడలను 2021 జులై 23 నుండి ఆగస్ట్ 8 వరకు నిర్వహించడం జరిగింది .

2024---పారిస్ (ఫ్రాన్స్ ) లో జరుగనున్నాయి. గతంలో 2 సార్లు ఈ నగరం ఒలింపిక్స్ కు (1900,1924) అతిధ్యం ఇచ్చింది

2028.. లాస్ ఏంజిల్స్ (అమెరికా లో జరుగనున్నాయి .

2032... బ్రిస్బేన్స్ (ఆస్ట్రేలియా) లో జరుగనున్నాయి .
ఆస్ట్రేలియాలో తొలిసారి 1956లో మెల్ బోర్న్ లో , 2వ సారి 2000లో సిడ్నీ లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించారు .
దీంతో అమెరికా తర్వాత 3 వేర్వేరు నగరాల్లో ఒలింపిక్స్ ను నిర్వహించే అవకాశం దక్కిన దేశం ఆస్ట్రేలియనే .

givinginfo4u
givinginfo4u@gmail.com

ఒలింపిక్స్ కు అత్యధికంగా  4 సార్లు అతిథ్యమిచ్చిన దేశం – అమెరికా (1904,1932,1984,1996).

ఒలింపిక్స్ ను అత్యధికంగా 3 సార్లు నిర్వహించిన నగరం – లండన్ (1908,1948,2012 )

2016 ఆగస్ట్ లో ఒలింపిక్స్ క్రీడలు తొలిసారి ఒక దక్షిణ అమెరికా దేశం (బ్రెజిల్ ) లో జరిగాయి

givinginfo4u
givinginfo4u@gmail.com

ప్రతి ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించిన ఏకైక దేశం --- బ్రిటన్

టోక్యో  ఒలింపిక్స్  - 2020 విశేషాలు
టోక్యో ఒలింపిక్స్ 2021 జులై 23నా ప్రారంభమై  2021 ఆగస్ట్ 8నా ఘనంగా ముగిశాయి . కరోనా కారణంగా సంవత్సరం పాటు వాయిదా పడిన ఈ క్రీడలను మార్కెటింగ్ , ఇతర కారణాల వల్ల టోక్యో ఒలింపిక్స్ -2020 గానే పరిగణిస్తున్నారు .

givinginfo4u
givinginfo4u@gmail.com

టోక్యోలో ఉన్న జపాన్ నేషనల్ స్టేడియం లో జపాన్ రాజు నరుహీటో 2021 జూలై23 న క్రీడలు ప్రారంభించారు .

ఈ క్రీడల మోటో : యునైటెడ్ బై ఎమోషన్

మొత్తం క్రీడాంశాలు : 33

టోక్యో ఒలింపిక్స్ లో తొలి స్వర్ణ పతకాన్ని సాధించినది చైనా షూటర్ కీయన్ యాంగ్ (2021 జూలై 24 )

టోక్యో ఒలింపిక్స్ అగ్రస్థానంలో అమెరికా

2021ఆగస్ట్ 8 న ముగిసిన టోక్యో ఒలింపిక్స్ లో అమెరికా 39 స్వర్ణపతకాలతో  పతకల పట్టికలో అగ్రస్థానం లో నిలిచింది  ( మొత్తం 113 పతకాలు గెలుచుకుంది

givinginfo4u
givinginfo4u@gmail.com

# Top 10 performers by total medal count

| Rank | Country | Gold | Silver | Bronze | Total |
|---|---|---|---|---|---|
| 1 | US | 39 | 41 | 33 | 113 |
| 2 | China | 38 | 32 | 18 | 88 |
| 3 | ROC | 20 | 28 | 23 | 71 |
| 4 | Great Britain | 22 | 21 | 22 | 65 |
| 5 | Japan | 27 | 14 | 17 | 58 |
| 6 | Australia | 17 | 7 | 22 | 46 |
| 7 | Italy | 10 | 10 | 20 | 40 |
| 8 | Germany | 10 | 11 | 16 | 37 |
| 9 | Netherlands | 10 | 12 | 14 | 36 |
| 10 | France | 10 | 12 | 11 | 33 |

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

# ఒలింపిక్స్ లో భారత్

1900 సంవత్సరం లో జరిగిన పారిస్ ఒలింపిక్స్ లో తొలిసారిగా భారత్ పాల్గొంది . ఈ క్రీడల్లో భారత్ తరుపున పాల్గొన్న బ్రిటీష్ పౌరుడు నార్మన్ ప్రిచర్డ్ 200 మీటర్ల రజత పతకాలు సాధించాడు . ఆ తర్వాత 1904 ,1908,1912 ల్లో భారత్ పాల్గొనలేదు .1920నుండి ఇప్పటి వరకు జరిగిన అన్నీ ఒలింపిక్స్ లలో భారత్ పాల్గొంది

జట్టుగా పతకాలు : హాకీ : 8 స్వర్ణాలు
(1928 , 1932 ,1936, 1948
,1952,1956,1964,1980),ఒక రజతం
(1960) , 3 కాంస్యలు
(1968,1972,2020 )

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

వరుసగా రెండు ఒలింపిక్స్ ల్లో (2008 ,2012 ) రెండు వ్యక్తిగత  పతకాలు సాధించిన తొలి భారతీయుడు – సుశీల్ కుమార్ (రెజ్లర్ )

ఒలింపిక్స్ వ్యక్తిగత విభాగంలో భారత్ కు అత్యధిక పతకాలు అందించిన క్రీడాంశం రెజ్లింగ్ .ఒలింపిక్స్ లో వ్యక్తిగతంగా స్వర్ణ పతకం సాధించిన తొలి భారతీయుడు – అభినవ్ బింద్రా , 2వ వ్యక్తి నీరజ్ చోప్రా

టోక్యో ఒలింపిక్స్-2020లో భారత్

టోక్యో ఒలింపిక్స్ లో 1 స్వర్ణం , 2 రజతాలు ,4 కాంస్యలతో కలిపి మొత్తం 7 పతకాలు గెలిచి పతకాల పట్టికలో భారత్ 48వ స్థానం లో నిలిచింది

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

టోక్యో ఒలింపిక్స్ లో నీరజ్ చోప్రాకు స్వర్ణ పతకం

పురుషుల జావెలిన్ త్రోలో హరియాణకు చెందిన నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్ సాధించాడు . జావెలిన్ త్రో ఫైనల్లో 87.58 మీటర్ల ప్రదర్శనతో స్వర్ణం దక్కించుకున్నాడు. ఒలింపిక్స్ చరిత్రలో వ్యక్తిగత విభాగంలో స్వర్ణం తెచ్చిన 2వ భారత క్రీడకారుడిగా నీరజ్ చోప్రా చరిత్రకెక్కాడు .

givinginfo4u
givinginfo4u@gmail.com

2008బీజింగ్ ఒలింపిక్స్ లో షూటింగ్ విభాగం లో అభినవ్ బింద్రా భారత్ కు తొలి స్వర్ణం అందించాడు .

రజత పతకం సాధించిన మీరాబాయి చాను టోక్యో ఒలింపిక్స్ లో తొలి రోజు ( జూలై 24న) జరిగిన మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఈవెంట్ 49 కేజీల విభాగం లో మణిపూర్ కు చెందిన మీరాబాయి చాను రజత పతకాన్ని గెల్చుకుంది .

givinginfo4u
givinginfo4u@gmail.com

మీరాబాయి మొత్తం 202 కేజీల బరువెత్తి సిల్వర్ మెడల్ దక్కించుకుంది . ఒలింపిక్స్ లో భారత్ తరుపున రజతం నెగ్గిన రెండో మహిళా క్రీడకారిణిగా , వెయిట్ లిఫ్టింగ్ లో రజతం నెగ్గిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది . తొలి రోజే భారత్ ఖాతాలో పతకం చేరటం ఒలంపిక్స్ చరిత్రలో ఇదే తొలి సారి .

givinginfo4u
givinginfo4u@gmail.com

రజత పతకాన్ని గెల్చుకున్న రవి కుమార్ దహియా

ఒలింపిక్స్ రెజ్లింగ్ లో ఇండియన్ రెజ్లర్ రవికుమార్ దహియా 57 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు . రజత పతకాన్ని గెలిచిన 2వ ఇండియన్ రెజ్లర్ గా నిలిచాడు .

givinginfo4u
givinginfo4u@gmail.com

పూసర్ల వెంకట (పీవీ ) సింధుకు కాంస్య పతకం

టోక్యో ఒలింపిక్స్ – 2020 లో మహిళా బ్యాడ్మింటన్  సింగిల్స్ లో పీవీ సింధు కాంస్య పతకాన్ని సాధించింది . 2016 రియో ఒలింపిక్స్ లో రజతం గెల్చుకున్న సింధు , ఇప్పుడు కంచు పతకం అందుకొని ఈ ఘనత సాధించిన రెండో భారత ప్లేయర్ గా తొలి మహిళా గా ఘనత సృష్టించింది

www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

పీవీ సింధు కంటే ముందు రెజ్లర్ సుశీల్ కుమార్ ఒలింపిక్స్ క్రీడల్లో 2 వ్యక్తిగత పతకాలు సాధించిన భారత ప్లేయర్ గా ఘనత వహించాడు .

ఒలింపిక్స్ లవ్లీనా బొర్గోహైనాకు కాంస్య పతకం

టోక్యో ఒలింపిక్స్ భారత మహిళా బాక్సర్ లవ్లీనా బొర్గోహైనా (69 కేజీలు ) కాంస్య పతకం సాధించింది . దీంతో విశ్వ క్రీడల్లో విజేందర్ సింగ్ (2008), మేరికోమ్ (2012)ల తర్వాత పతకం నెగ్గిన మూడో బాక్సర్ గా లవ్లీనా ఘనత వహించింది

givinginfo4u
givinginfo4u@gmail.com

ఒలింపిక్స్ లో కాంస్య పతకాన్ని గెల్చుకున్న హాకీ జట్టు

టోక్యో ఒలింపిక్స్ లో భారత పురుషుల హాకీ జట్టు కాంస్య పతకాన్ని గెల్చుకుంది . కాంస్య పతాక పోరులో భారత్ 5- 4 గోల్స్ తేడాతో జర్మనీ ని ఓడించింది

1980 మాస్కో ఒలింపిక్స్ తర్వాత ఇన్నేళ్లుకు మళ్ళీ భారత్ ఖాతాల్లో మరో హాకీ పతకం చేరింది .

givinginfo4u
givinginfo4u@gmail.com

**భారత జట్టుకు మన్ ప్రీత్ సింగ్ సారథ్యం వహించాడు**

givinginfo4u
www.givinginfo4u.com
givinginfo4u@gmail.com

ఒలింపిక్స్ లో బజరంగ్ పూనియాకు కాంస్య పతకం

టోక్యో ఒలింపిక్స్ లో హరియాణకు చెందిన భారత స్టార్ రెజ్లర్ బజరంగ్  కాంస్య పతకం సాధించాడు . ఆగస్ట్ 7నా జరిగిన పురుషుల ఫ్రిస్టయల్ 65 కేజీల విభాగం కాంస్యం పతాక పోరులో బజరంగ్ , దౌలత్ నియాజ్ బెకోవ్ (కజకిస్తాన్ ) పై గెలిచి కాంస్యాన్ని చేజిక్కించుకున్నాడు .